ప్రతిభ

గ్రూప్స్ ప్రత్యేకం

# కాగితం ఉత్పత్తిలో ప్రథమ స్థానంలో ఉన్న రాష్ట్రం..?

## ఇండియన్ జాగ్రఫీ

### భారతదేశం– పరిశ్రమలు

**1.** కిందివాటిలో జౌళి పరిశ్రమలకు సంబంధించినవి ఏవి?
1) నూలు- వస్త్ర పరిశ్రమ
2) జనపనార పరిశ్రమ
3) పట్టు, ఉన్ని వస్త్ర పరిశ్రమలు 4) పైవన్నీ

**2.** దేశంలో మొదటి నూలు-వస్త్ర పరిశ్రమను 1818 లో ఎక్కడ ప్రారంభించారు?
1) రిష్రా 2) ఫోర్ట్‌గ్లాస్టర్
3) ముంబయి 4) పుణె

**3.** దేశంలో అధునాతన నూలు-వస్త్ర పరిశ్రమను 'ముంబయి' సమీపంలో ఎప్పుడు ప్రారంభమైంది?
1) 1855 2) 1854 3) 1857 4) 1856

**4.** దేశంలో అత్యధిక సంఖ్యలో నూలు మిల్లులు ఏ రాష్ట్రంలో విస్తరించి ఉన్నాయి?
1) తమిళనాడు 2) మహారాష్ట్ర
3) గుజరాత్ 4) పంజాబ్

**5.** నూలు-వస్త్రాల ఉత్పత్తిలో ప్రథమ స్థానంలో ఉన్న రాష్ట్రం ఏది?
1) మహారాష్ట్ర 2) ఆంధ్రప్రదేశ్
3) తమిళనాడు 4) రాజస్థాన్

**6.** దేశంలో అత్యధిక సంఖ్యలో శ్రామికులకు ఉపాధి కల్పిస్తున్న పరిశ్రమ ఏది?
1) ఇనుము - ఉక్కు 2) సిమెంటు
3) నూలు - వస్త్ర 4) జనపనార

**7.** 'కాటన్ పోలీస్ ఆఫ్ ఇండియా' అని ఏ నగరాన్ని పేర్కొంటారు?
1) కోయంబత్తూరు 2) అహ్మదాబాద్
3) ముంబయి 4) సూరత్

**8.** 'సౌత్ ఇండియన్ మాంచెస్టర్' అని ఏ నగరాన్ని పిలుస్తారు?
1) బెంగళూరు 2) చెన్నై
3) గుంటూరు 4) కోయంబత్తూరు

**9.** దేశంలో ముంబయి నగరం తర్వాత నూలు - వస్త్ర పరిశ్రమకి ప్రసిద్ధి చెందిన నగరం ఏది?
1) సూరత్ 2) అలహాబాద్
3) భోపాల్ 4) అహ్మదాబాద్

**10.** దేశంలో మొదటి 'జనపనార పరిశ్రమ' 1855 లో ఎక్కడ ప్రారంభమైంది?
1) రిష్రా 2) సాక్చీ
3) ఫోర్ట్‌గ్లాస్టర్ 4) కుల్టీ

**11.** ప్రపంచంలో జనపనార ఉత్పత్తిలో ప్రథమ స్థానంలో ఉన్న దేశం ఏది?
1) బంగ్లాదేశ్ 2) భారతదేశం
3) అమెరికా 4) చైనా

**12.** దేశంలో అత్యధిక సంఖ్యలో జనపనార మిల్లులు విస్తరించి ఉన్న రాష్ట్రం ఏది?
1) అసోం 2) పశ్చిమ్ బంగ
3) బిహార్ 4) ఒడిశా

### దేశంలో కొన్ని ప్రధాన నగరాలు/ పట్టణాలు విస్తరించి ఉన్న పరిశ్రమలు

| నగరాలు | పరిశ్రమలు |
|---|---|
| ★ బాలిగంజ్ | - పేపరు పరిశ్రమ |
| ★ దారివాల్ | - ఉన్ని ఉత్పత్తులు |
| ★ భాగల్‌పూర్ | - పట్టు పరిశ్రమ |
| ★ అహ్మదాబాద్ | - నూలు-వస్త్ర పరిశ్రమ |
| ★ డార్జిలింగ్ | - తేయాకు |
| ★ ఆగ్రా | - తోలు పరిశ్రమ |
| ★ చెన్నై | - తోలు పరిశ్రమ |
| ★ నేపానగర్ | - న్యూస్‌ప్రింట్ |
| ★ శివకాశి | - మందుగుండు సామాగ్రి |
| ★ గుంటూరు | - పొగాకు పరిశ్రమ |
| ★ సూరత్ | - నూలు-వస్త్ర పరిశ్రమ |
| ★ కోయంబత్తూరు | - నూలు-వస్త్ర పరిశ్రమ |
| ★ సెరంపూర్ | - కాగితాల పరిశ్రమ |
| ★ రాజమండ్రి | - పేపరు పరిశ్రమ |
| ★ కోల్‌కతా | - జనపనార |
| ★ నీలగిరి ప్రాంతం | - తేయాకు పరిశ్రమ |
| ★ మైసూర్ | - పట్టు పరిశ్రమ |

★ కర్ణాటకలోని "బెళగొల" ప్రాంతంలో ఉన్న పేపరు కర్మాగారం కిందివాటిలో దేన్ని ముడి సరకుగా వినియోగించుకుంటుంది? *జవాబు: 3*
1) వెదరు 2) సబాయ్ గడ్డి 3) బగస్సీ 4) పైవన్నీ

★ కిందివాటిలో తోలు పరిశ్రమకి చెందిన ప్రధాన కేంద్రాలు ఏవి? *జవాబు: 4*
1) కాన్పూర్, ఆగ్రా 2) కోల్‌కతా, షోలాపూర్
3) చెన్నై, జయపుర 4) పైవన్నీ

★ దేశంలో పంచదార కర్మాగారాలు ఎదుర్కొంటున్న సమస్యలను అధ్యయనం చేయడానికి ఏర్పాటు చేసిన కమిటీ ఏది? *జవాబు: 2*
1) రాజలింగం 2) మహాజన్ 3) సావర్కర్ 4) కె.సి. నియోగి

**13.** హుగ్లీ నదీ పరీవాహక ప్రాంతం ఏ పరిశ్రమకి ప్రసిద్ధి?
1) నూలు - వస్త్ర 2) ఇనుము - ఉక్కు
3) జపనార 4) ఉన్ని పరిశ్రమ

**14.** 'గోల్డెన్ ఫైబర్ ఆఫ్ ఇండియా' అని దేన్ని పిలుస్తారు?
1) జనపనార 2) ఉన్ని వస్త్రాలు
3) పట్టు 4) నూలు-వస్త్ర

**15.** దేశంలో మొదటి ఉన్ని-వస్త్ర పరిశ్రమని ఎక్కడ ప్రారంభించారు?
1) కోల్‌కతా 2) పట్నా
3) కాన్పూర్ 4) అమృత్‌సర్

**16.** ఉన్ని వస్త్రాల ఉత్పత్తిలో ప్రథమ స్థానంలో ఉన్న రాష్ట్రం ఏది?
1) పంజాబ్ 2) ఉత్తర్‌ప్రదేశ్
3) జమ్మూ-కశ్మీర్ 4) రాజస్థాన్

**17.** పంజాబ్‌లో ఉన్ని వస్త్రాల ఉత్పత్తికి ప్రసిద్ధి చెందిన ప్రాంతాలు ఏవి?
1) గురుదాస్‌పూర్ 2) లుధియానా
3) అమృత్‌సర్ 4) పైవన్నీ

**18.** దేశంలో మొదటి అధునాతన -వస్త్ర పరిశ్రమని 1932 లో ఎక్కడ ప్రారంభించారు?
1) కాన్పూర్ 2) అలహాబాద్
3) పట్నా 4) హౌరా

**19.** పట్టు-వస్త్రాల ఉత్పత్తిలో భారతదేశ స్థానం ఎంత?
1) మొదటిది 2) రెండోది
3) మూడోది 4) నాలుగోది

**20.** దేశంలో పట్టు-వస్త్రాల ఉత్పత్తిలో ప్రథమ స్థానంలో ఉన్న రాష్ట్రం ఏది?
1) బిహార్ 2) చత్తీస్‌గఢ్
3) కర్ణాటక 4) తమిళనాడు

**21.** పాలిమరైజేషన్ ప్రక్రియ ద్వారా తయారు చేసే సింథటిక్ వస్త్రాల ఉత్పత్తిలో ప్రథమ స్థానంలో ఉన్న రాష్ట్రం ఏది?
1) మహారాష్ట్ర 2) గుజరాత్
3) తమిళనాడు 4) పశ్చిమ్ బంగ

**22.** కిందివాటిలో దేశంలో ఉత్పత్తి అవుతున్న పట్టు రకాలు ఏవి?
1) మల్బరి 2) టస్సర్
3) ముగ, ఎరి 4) పైవన్నీ

**23.** జౌళి పరిశ్రమ తర్వాత దేశంలో అతిపెద్ద వ్యవసాయాధార పరిశ్రమ ఏది?
1) పేపరు పరిశ్రమ 2) రబ్బరు పరిశ్రమ
3) పంచదార పరిశ్రమ 4) తోళ్ల పరిశ్రమ

**24.** దేశంలో మొదటి పంచదార పరిశ్రమని ఏ రాష్ట్రంలో ఏర్పాటు చేశారు?
1) ఉత్తర్‌ప్రదేశ్ 2) తమిళనాడు
3) బిహార్ 4) పశ్చిమ్ బంగ

**25.** ప్రస్తుతం దేశంలో అత్యధికంగా పంచదార పరిశ్రమలు విస్తరించి ఉన్న రాష్ట్రం ఏది?
1) ఉత్తర్ ప్రదేశ్ 2) బిహార్
3) ఆంధ్రప్రదేశ్ 4) మధ్యప్రదేశ్

**26.** కింది ఏ వ్యవసాయాధార పరిశ్రమను ముడిసరుకు కోసం పంట భూములకు దగ్గరలో నెలకొల్పాలి?
1) నూలు - వస్త్ర పరిశ్రమ 2) జనపనార పరిశ్రమ
3) పట్టు పరిశ్రమ 4) పంచదార పరిశ్రమ

**27.** దేశంలో సహకార రంగంలో అత్యధికంగా పంచదార కర్మాగారాలను ఏ రాష్ట్రంలో ఏర్పాటు చేశారు?
1) మహారాష్ట్ర 2) పశ్చిమ్ బంగ
3) ఉత్తర్ ప్రదేశ్ 4) బిహార్

**28.** అంతరిక్ష వాహనాలకు ఉపయోగపడే ఇంధనాన్ని ఏ పంచదార పరిశ్రమలో తయారు చేస్తున్నారు?
1) బోధన్‌లోని నిజాం పంచదార కర్మాగారం
2) సామర్లకోటలోని సర్వరాయ షుగర్స్
3) తణుకులోని ఆంధ్రా షుగర్స్
4) ఏదీకాదు

**29.** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మొదటి పంచదార కర్మాగారాన్ని ఏటికొప్పాక దగ్గర ఎప్పుడు ఏర్పాటు చేశారు?
1) 1951 2) 1933
3) 1921 4) 1943

**30.** దేశంలో మొదటి కాగితపు పరిశ్రమను 1832 లో ఎక్కడ ఏర్పాటు చేశారు?
1) రిష్రా 2) షేరంపూర్
3) సాక్చీ 4) సింద్రి

**31.** దేశంలో మొదటి అధునాతన కాగితపు పరిశ్రమను 1870 లో ఎక్కడ ఏర్పాటు చేశారు?
1) నేపానగర్ - మధ్యప్రదేశ్
2) హోషంగాబాద్ - మధ్యప్రదేశ్
3) సిర్‌పూర్ కాగజ్‌నగర్ - ఆదిలాబాద్
4) బాలీగంజ్ - పశ్చిమ్ బంగ

**32.** దేశంలో కాగితపు పరిశ్రమను ప్రవేశ పెట్టినవారు ఎవరు?
1) ముస్లింలు 2) బ్రిటీష్ వారు
3) పోర్చుగీసు వారు 4) డచ్ వారు

**33.** దేశంలో అత్యధిక సంఖ్యలో పేపరు మిల్లులు ఉన్న రాష్ట్రం ఏది?
1) ఉత్తర్ ప్రదేశ్ 2) చత్తీస్‌గఢ్
3) మధ్యప్రదేశ్ 4) పశ్చిమ్ బంగ

**34.** కింది ఏ ప్రాంతంలో 'నేషనల్ న్యూస్ ప్రింట్' కర్మాగారం ఉంది?
1) హోషంగాబాద్ 2) నేపా నగర్
3) భద్రాచలం 4) బాలీగంజ్

**35.** దేశంలో పేపరు పరిశ్రమను ఎప్పుడు ప్రభుత్వ అజమాయిషీ నుంచి తొలగించి వంద శాతం విదేశీ పెట్టుబడులకు అనుమతించారు?
1) 1991 2) 1995
3) 1997 4) 2001

**36.** దేశంలో కాగితం ఉత్పత్తిలో ప్రథమ స్థానంలో ఉన్న రాష్ట్రం ఏది?
1) మధ్యప్రదేశ్ 2) ఆంధ్రప్రదేశ్
3) తమిళనాడు 4) మహారాష్ట్ర

**37.** దేశంలో మొదటిసారిగా సహజ రబ్బరును 1904 లో ఏ రాష్ట్రంలో తయారు చేశారు?
1) కేరళ 2) తమిళనాడు
3) కర్ణాటక 4) మహారాష్ట్ర

**38.** దేశంలో మొదటి సింథటిక్ రబ్బరు కర్మాగారాన్ని 1955 లో ఎక్కడ ఏర్పాటు చేశారు?
1) కర్ణాటకలోని బరేలి
2) పశ్చిమ్ బంగలోని రాణిగంజ్
3) ఒడిశాలోని మయూర్‌భంజ్
4) కేరళలోని తిరువనంతపురం



రచయిత
- ఎస్.వి. నారాయణ
విషయ నిపుణులు

**39.** దేశంలో రబ్బరు ఉత్పత్తిలో ప్రథమ స్థానంలో ఉన్న రాష్ట్రం ఏది?
1) తమిళనాడు 2) కేరళ
3) కర్ణాటక 4) ఉత్తర్ ప్రదేశ్

**40.** దేశంలో మొదటి అగ్గిపుల్లల పరిశ్రమను 1921 లో ఎక్కడ ఏర్పాటు చేశారు?
1) శివకాశి 2) త్రిశూర్
3) అహ్మదాబాద్ 4) కోవిల్‌పట్టి

**41.** అగ్గిపుల్లల ఉత్పత్తిలో ప్రథమ స్థానంలో ఉన్న రాష్ట్రం ఏది?
1) తమిళనాడు 2) ఉత్తర్ ప్రదేశ్
3) కర్ణాటక 4) పశ్చిమ్ బంగ

**42.** లక్క పరిశ్రమకి ప్రసిద్ధి చెందిన రాష్ట్రం ఏది?
1) మహారాష్ట్ర 2) మధ్యప్రదేశ్
3) కేరళ 4) ఝార్ఖండ్

**43.** కేన్ పరిశ్రమకి ప్రసిద్ధిగాంచిన రాష్ట్రం ఏది?
1) చత్తీస్‌గఢ్ 2) కేరళ
3) మధ్యప్రదేశ్ 4) మహారాష్ట్ర

**44.** టెండు ఆకులు లేదా తునికాకు ఏ పరిశ్రమకి ముడి సరుకుగా ఉపయోగపడుతుంది?
1) సిగరెట్ 2) చుట్టల తయారీ
3) బీడీ పరిశ్రమ 4) పైవన్నీ

**45.** ప్రపంచంలో లక్క ఉత్పత్తిలో ప్రథమ స్థానంలో ఉన్న దేశం ఏది?
1) చైనా 2) బంగ్లాదేశ్
3) మయన్మార్ 4) భారతదేశం

**46.** 'ఖైర్' అనే చెట్టు నుంచి దేన్ని ఉత్పత్తి చేస్తారు?
1) లక్క 2) సింథటిక్ రబ్బరు
3) రెజిన్ 4) కేన్

**47.** దేశంలో మొదటి తోలు పరిశ్రమను ఎక్కడ ఏర్పాటు చేశారు?
1) మద్రాసు 2) ఆగ్రా
3) కాన్పూర్ 4) అలహాబాద్

**48.** ప్రపంచంలో తోలు ఉత్పత్తుల్లో ప్రథమ స్థానంలో ఉన్న దేశం ఏది?
1) భారతదేశం 2) అమెరికా
3) బంగ్లాదేశ్ 4) పాకిస్థాన్

### జవాబులు

| | | | | |
|---|---|---|---|---|
| 1- 4 | 11-2 | 21-1 | 31-4 | 41-1 |
| 2-2 | 12-2 | 22-4 | 32-1 | 42-4 |
| 3-2 | 13-3 | 23-3 | 33-1 | 43-2 |
| 4-1 | 14-1 | 24-3 | 34-2 | 44-3 |
| 5-1 | 15-3 | 25-1 | 35-3 | 45-4 |
| 6-3 | 16-1 | 26-4 | 36-4 | 46-3 |
| 7-3 | 17-4 | 27-1 | 37-1 | 47-3 |
| 8-4 | 18-4 | 28-3 | 38-1 | 48-1. |
| 9-4 | 19-2 | 29-2 | 39-2 | |
| 10-1 | 20-3 | 30-2 | 40-3 | |

మీ అభిప్రాయాలు పంపాల్సిన మెయిల్ ఐడీ
pratibhadesk@eenadu.net